క్లుప్తంగా

నానికి నేతల పరామర్శ



కామిరెడ్డి నానిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వెంకట్రావు, పార్టీ నాయకులు

దెందులూరు: వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షుడు కామిరెడ్డి నాని శ్రీరామవరం గ్రామం మాజీ సర్పంచ్ కామిరెడ్డి జలజాక్షిని ఆయన నివాసంలో శని వారం గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, నాయకులు కారుమంచి రమేష్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి తొత్తడి వేదకు మారి, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవ కాంతం పరామర్శించారు. పరామర్శించిన వారిలో పార్టీ దెందులూరు మండల నాయ కులు నిట్టా గంగరాజు, తొత్తడి కృష్ణ ఉన్నారు. **పెదవేగి :** వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు కామిరెడ్డి నాని పలువురు పార్టీ శ్రేణులు పరామర్శించారు. పరామర్శిం చిన వారిలో భీమడోలు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాయపాటి సత్తిబాబు, మధుకూరి చిన్న (రామకృష్ణ) పరామర్శించారు.

పూర్వ విద్యార్థుల సేవలు మరువలేనివి



పాఠశాలకు కుర్చీలు అందచేసిన పూర్వ విద్యార్థులు

దెందులూరు: పూర్వ విద్యార్థుల సేవలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు తెలిపారు. మండలంలోని గారపాటి హైమావతి దేవి ఉన్నత పాఠశాలకు 1989–90 పదో తరగతి విద్యార్థులు 20 కుర్చీ లను శనివారం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వడ్లపట్ల విజయకుమార్‌కు అంద జేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సంపంగి సింహాచలం, హజారే, మామిడి శ్రీని వాసరావు, గొల్లపూడి వెంకటేశ్వరరావులను ప్రధానోపాధ్యాయులు విజయకుమార్, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్వా ల్యాబ్‌లో మట్టి నమూనాల పరీక్షలు

భీమడోలు: మండలంలోని ఇంటిగ్రేటెడ్ ఆక్వా ల్యాబ్ నందు చేపలు, రొయ్యల చెర్వులకు సం బంధించి నీటి, మట్టి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మత్స్యశాఖ ఎఫ్‌డీవో దుర్గాభవాని శనివారం తెలిపారు. ఆక్వా ల్యాబ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలచే గుర్తింపు పొందిన కాకినాడకు చెందిన ల్యాబ్ టెక్నీషియన్‌చే మట్టి నమూనాలు పరీ క్షింపబడి నాణ్యత గల నివేదికలు అందజే యడం జరుగుతుందన్నారు. మండల పరి ధిలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ల, ఆగ డాలలంక, అంబర్‌పేట తదితర గ్రామాలకు చెందిన ఆక్వా రైతులు ఈ సేవలను సద్వి నియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

11 గ్రామాల్లో రీసర్వే వేగవంతం



తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వే పనితీరును పరిశీలిస్తున్న అధికారులు

దెందులూరు: మండలంలో తహసీల్దార్ బీ.సుమతి ఆధ్వర్యంలో 11 గ్రామ పంచాయ తీలో సరిహద్దు నిర్ధారణ కార్యక్రమం ప్రారం భించామని రీ సర్వే దెందులూరు మండల డిప్యూటీ తహసీల్దార్ రవిచంద్ర అన్నారు. శని వారం దెందులూరు తహసీల్దార్ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో రీ సర్వే ఆన్‌లైన్ కార్యక్రమం వేగ వంతంగా జరుగుతున్నాయన్నారు. మండల సర్వేయర్ అన్ని గ్రామాల సర్వేయర్లు, వీఆర్ ఓలు, వీఆర్‌ఏలు సమష్టిగా రీసర్వే కార్యక్రమం లో తమ పూర్తి సహాయ సహకారాలు అం దిస్తున్నారన్నారు. మండలంలో పైలెట్ ప్రాజెక్టు రెండు గ్రామాల్లో దాదాపు రీసర్వే కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. అనంతరం ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన తహసీల్దార్ కార్యా లయంలో పరిశీలించారు.

పాలసానిపల్లి గురుకుల కళాశాల అభివృద్ధికి చర్యలు

భీమడోలు: పాలసానిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల అభివృద్ధికి అన్ని విధాలుగా తన వంతు కృషి చేస్తానని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. పాల సానిపల్లి గురుకుల కళాశాలలో కూలిన రెండు స్లాబ్‌ల ప్రాంతాన్ని, శిథిలావస్థకు చేరిన తరగతి గదుల సముదాయాన్ని ఆయన శని వారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ రహీమాబేగం, క్షత్రియ కార్పొరే షన్ డైరెక్టర్ పొత్తూరి వాసురాజు, పంచాయతీ కార్యదర్శి యు.జయరామకృష్ణ, పెద్దలు ప్రత్తి మదన్ తదితరులు పాల్గొన్నారు.

దారి.. అధ్వానంగా మారి..

కనీసం గుంటలు పూడ్చాలని వేడుకోలు



భీమడోలు సంతమార్కెట్ నుంచి జంక్షన్ వరకు మరమ్మతులు చేసిన రోడ్డు



భీమడోలులో నీటితో నిండిన రాజుల వీధి రోడ్డు

భీమడోలు: మండల వ్యాప్తంగా ప్రధాన రహదా రులు గుంతలు.. గోతులతో దారుణంగా మారాయి. అధికారులు, పాలకుల నిర్లక్ష్యానికి నిలు వెత్తు సాక్ష్యంగా రోడ్లు చిరునామాగా మారాయి. భీమడోలు రైల్వే గేటు నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల వెళ్లే ప్రధాన రహదారి గోతులతో నిండిపోవడంతో ప్రజలు, భక్తులు, యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడడం తో గుంతల్లో చేరిన నీరు వల్ల వాటిని అంచనాలు వేయక ద్విచక్రవాహనాలు పడి క్షతగాత్రుల వుతున్నారు. దీంతో రాత్రి వేళల్లో ప్రయాణం క్షణం క్షణం భయపడాల్సి వస్తుందని వాహన చోదకులు గగ్గోలు పెడుతున్నారు. గుండుగొలను నుంచి భోగా పురం వరకు వెళ్లే రహదారి ఛిద్రమైంది. రైతులు, ప్రజలు రాకపోకలు సాగించాలంటేనే భయపడి పోతున్నారు. భీమడోలు వంతెన నుంచి పెదలింగం పాడుకు వెళ్లే రహదారి శిథిలావస్థకు చేరి ప్రజల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. భీమ డోలు రాజుల వీధిలోని రోడ్డు గుంతలు పడ్డాయి. ఇలా ప్రతి గ్రామంలోని ప్రధాన రహదారులు అధ్వా న్నంగా మారాయి. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఆట్టహాసంగా చేపట్టిన పల్లె పండుగ రోడ్లకు బిల్లులు రాక కాంట్రాక్టర్లు ఆ పనులు వది లేశారు. దీంతో రోడ్లు మరింత దారుణంగా ఉండ డంతో ప్రజలంతా ముక్తకంఠంతో విమర్శిస్తున్నారు.

మున్నాళ్ల ముచ్చటగా మారిన భీమడోలు జంక్షన్ టూ సంతమార్కెట్ రోడ్డు

ప్రాంతాలభివృద్ధిలో రోడ్లు ప్రధాన పాత్ర వహిస్తా యన్న విషయం అందరికి తెలిసిందే. అయితే రోడ్లు పది కాలాల పాటు ప్రయాణికులకు ఉపయోగపడా లంటే వాటి నిర్మాణంలో నాణ్యతకు పెద్ద పీట వేయాలి. రోడ్లపై నీరు నిలిచిపోకుండా నిర్వహణ ఎంతో ముఖ్యం. ప్రస్తుతం రోడ్ల నిర్వహణను గాలి కొదిలేయడంతో ప్రజలు, భక్తులు నానా అవస్థలు పడుతున్నారు. జాతీయ, రాష్ట్రీయ రహదారులను కలుపుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల వెళ్లే భీమడోలు, ద్వారకాతిరుమల రోడ్డు ప్రమాదా లకు భయానకంగా మారింది. నాలుగు నెలల కితం భీమడోలు జంక్షన్ నుంచి సంతమార్కెట్ రోడ్డుకు లక్షలాది రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేప ట్టగా చిన్నపాటి వర్షాలకు రోడ్డంతా ఛిద్రంగా తయారవుతుంది. ద్వారకాతిరుమలకు వెళ్లే భక్తుల ప్రయాణం నరకయాతనంగా మారింది.... రాత్రి సమయాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. గుంతలు పూడ్చి గొప్పలు చెప్పుకుం టున్నా పాలకులు, అధికారులు... మున్నాళ్ల ముచ్చ టగా మారిన రోడ్లు వారి పనితీరును వెక్కిరిస్తుంది. అదే విధంగా పాలసానిపల్లి గురుకుల కళాశాల శివారు రాష్ట్రీయ రహదారిపై రోడ్డు అధ్వాన్నంగా మారింది. దీంతో ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. మండల పరిధిలోని భీమడోలు జంక్షన్ నుంచి పోలసానిపల్లి శివారు వరకు ఐదు కిలోమీటర్ల దూరంలో గోతులతో నిం డాయి. ప్రజల నిత్య జీవితంలో రోడ్లకు ఉన్న ప్రాధా న్యత ఎంత చెప్పినా తక్కువేనని చెప్పాలి. రోడ్ల సమస్య ప్రజాభద్రతకు, ఆరోగ్యానికి ముంపుగా మారుతుంది. కనీసం రోడ్లపై ఏర్పడిన గోతులను పూడ్చాలని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. భీమడోలు ఆర్ అండ్ బీ ఏఈ జే.భాస్కరరావు వివరణ కోరగా రోడ్డుపై గోతులు ఏర్పడానికి డ్రెయినేజీ సమస్య లేకపోవడ మేనన్నారు. నిధులు మంజూరు కాగానే గోతులు పూడ్చేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.



పాలసానిపల్లి గురుకుల కళాశాల శివారు అధ్వానంగా ఉన్న ప్రధాన రహదారి

బ్యాగుల నాణ్యతలో డొల్లతనం



చిరిగిపోయిన స్కూల్ బ్యాగులు

దెందులూరు: కూటమి ప్రభుత్వం విద్యార్థు లకు పంపిణీ చేసిన బ్యాగుల నాణ్యతలో డొల్లతనం బయటపడుతోంది. పట్టుమని పది రోజులు కూడా కాకుండానే బ్యాగులు చిరిగిపోతున్నాయి. పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పుస్తకాల బ్యాగు ఇచ్చిన 50 రోజులకే చిరిగిపోయింది. మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఇచ్చిన బ్యాగులు జిప్పులు ఊడిపోవడం, చిరిగిపో వడం వంటివి జరుగుతున్నాయని, నాణ్యత లేని బ్యాగులు ఇవ్వడం ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన



విజేతలకు ప్రశంసా పత్రాలు అందచేసిన అధ్యాపకులు

గణపవరం: సమాచార హక్కు చట్టం ప్రజలకు, ప్రభు త్వానికి వారధి అని గణపవరం ప్రభుత్వ డిగ్రీకాలేజి ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అన్నారు. శనివారం మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీకాలేజిలో సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనమిక్స్, ఎన్ఎ స్ఎస్ 1, 2 యూనిట్ల ఆధ్వర్యంలో విద్యార్థులకు సమాచార హక్కుచట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ సమాచార హక్కుచట్టం గురిం చి తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం విజయాలు సవాళ్లు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వ హించి విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందచేశారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వరూపరాణి, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు వెంకటరమణ, మోహిన్ అన్సారీ, ఐక్యుఏసి కోఆర్డినే టర్ చైతన్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

కూటమి సర్కారు మూల్యం చెల్లించుకోక తప్పదు

కారుమూరిపై దౌర్జన్యాన్ని ఖండించిన బీసీ సంఘాలు

దెందులూరు: మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వ రావుపై జరిగిన దాడికి కూటమి ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని వైఎస్సార్ సీపీ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదుగురు సూర్యనారాయణ, వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ మండల కొండలరావు, వైఎస్సా ర్‌సీపీ బూత్ కమిటీల దెందులూరు నియోజకవర్గం అధ్యక్షుడు తలారి రామకృష్ణ, పార్టీ గ్రీవెన్స్ సెల్ రాష్ట్ర కార్యదర్శి కట్టా ఏసుబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఎలా అమలవుతు న్నాయో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తెలు సుకోవాలని హితవు పలికారు. దాడులు దౌర్జన్యాలు అక్రమ కేసులు పెడితే తర్వాత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. నింధితులను గుర్తించి చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అతి త్వరలోనే రాష్ట్ర బీసీ సంఘం సమావేశం నిర్వ హించి భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామ న్నారు. అధికారం చేతికొచ్చేవరకు బీసీలు తమ పార్టీకి వెన్నుముక అంటూ.. అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను అణగదొక్కాలని చేస్తున్న అన్ని ప్రయత్నాలను రాష్ట్రవ్యాప్తంగా బీసీలందరూ నిశితంగా గమనిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పెద్దలు బీసీలపై వైఖరిని మార్చుకోకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని రాష్ట్ర బీసీ నాయకులు హెచ్చరించారు.

అమరుల త్యాగాలు మరువలేనివి



కార్గిల్ విజయ్‌దివాస్ కార్యక్రమం నిర్వహించిన నర్సింగ్ కళాశాల విద్యార్థులు

దెందులూరు: కార్గిల్ యుద్ధంలో భారతదేశం కోసం ప్రాణత్యాగం చేసిన 527 మంది భారత సైనికుల ప్రాణత్యాగం స్ఫూర్తిదాయకమని, చరిత్ర ఉన్నంత కాలం వారి త్యాగం నిలిచిపోతుందని దెందులూరు నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ సుగ్గిశెట్టి సూకరాజు అన్నారు. శనివారం నర్సింగ్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని సీనియర్ విద్యార్థిని ఐ దివ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 26వ తేదీన ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందుగా వారి ఆత్మ శాంతికలగాలని మౌనం పాటించారు. ఈకార్యక్రమంలో నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

నిడమర్రు: మండలంలో లయన్స్ క్లబ్ సేవలు అభి నందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. గణపవరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బువ్వనపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు 15 ప్లాస్టిక్ కుర్చీలు, విద్యా ర్థులకు మధ్యాహ్న భోజనం నిమిత్తం స్టీలు ప్లేట్లు శనివారం హెచ్‌ఎం సంకు ఏసుబాబుకు అందజే శారు. ఈపాఠశాలను ఇటీవల ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేశారు. దీంతో ఉపాధ్యాయులకు సరిపడ కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్న విషయం లయన్స్ క్లబ్ దృష్టికి తీసుకువెళ్లడంతో 15 ప్లాస్టిక్ కుర్చీలు, నాలుగు సీలింగ్ ఫ్యాన్‌లు, విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి స్టీలు కంచాలను అందచేశారు. ఈ కార్య క్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెల్లంకి నరేష్, కార్యదర్శి కిలారి రవిబాబు, ఉపాధ్యక్షుడు కాకర్ల వినాయక, లయన్స్ జోన్ చైర్మన్ కె.సత్యనారాయణ మూర్తి, సభ్యులు బైరబోయిన మాల్యాద్రి, ఎంఎల్ ఎస్ నారాయణ, కె.శైలజ తదితరులు పాల్గొన్నారు.



బువ్వనపల్లి హైస్కూల్‌కు కుర్చీలు అందజేస్తున్న లయన్స్ సభ్యులు

దశలవారీగా హామీల అమలు

గణపవరం: ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవే రుస్తామని మంత్రి కె.అచ్చెన్నాయుడు చెప్పారు. గణపవరం వెలమపేటలో శనివారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సభలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, నేతలు పాల్గొన్నారు.

అక్రమ కేసులు, అరెస్టులకు భయపడం

- అక్రమ అరెస్టులను ఖండించిన వైఎస్సార్‌సీపీ నేతలు
- పోలీసుల తీరుపై ఆగ్రహం

దెందులూరు: కక్షపూరిత రాజకీయాలు మంచిది కాదని వైఎస్సార్‌సీపీ నేతలు హితవు పలికారు. వైఎ స్సార్‌సీపీ నేతలను కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిన తీరును తీవ్రంగా ఖండించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేసేలా పోలీసులు వ్యవ హరించడంపై మండిపడ్డారు. శుక్రవారం ఉదయం కామిరెడ్డి నానితో పాటు మాజీ ఎమ్మెల్యే కొఠారి అబ్బయ్యచౌదరి సోదరులు తేజ, ప్రదీప్‌లను ఏలూరు పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిం దే. దీనిపై కూటమి ప్రభుత్వానికి న్యాయస్థానంలో షాక్ తగిలింది. నిబంధనలు పాటించకుండా వారిని అరెస్ట్ చేయడంపై న్యాయమూర్తి పోలీసు లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు కోర్టు వారిని బెయిల్‌పై విడుదల చేసేందుకు ఆదేశాలిచ్చారు. అక్రమ నిర్బంధం, అరెస్టులపై అంతిమంగా న్యాయమే గెలిచిందని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతిని ధులు, నాయకులు, స్వచ్ఛంద సంఘాలు, ప్రజాప్ర తినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నేతల ఖండన

వడ్డీల కార్పొరేషన్ రాష్ట్ర మాజీ చైర్మన్ ముంగర సం జీవ్ కుమార్ దీనిపై స్పందిస్తూ రాజకీయాలు హుం దాగా చేయాలన్నారు. కక్షపూరిత రాజకీయాలు మంచిది కాదని చెప్పారు. ఏలూరు జెడ్పీటీసీ మం డల సరస్వతి మాట్లాడుతూ అత్యుత్సాహంతో నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరంగా ముందుకెళ తామని స్పష్టం చేశారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఏలూరు నగర అధ్యక్షుడు ప్రత్తిపాటి తంబి మాట్లా డుతూ సమాజంలో ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే దోషులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి డీవీఆర్‌కే చౌదరి మాట్లాడుతూ పార్టీ నేతల అక్రమ నిర్బంధంపై పార్టీ అధినేత వైఎస్ జగన్, జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు, కన్వీనర్లు తక్షణం స్పందిం చి చర్యలు తీసుకోవడం నాయకులు, కార్యకర్తలు నైతికంగా ధైర్యాన్ని ఇచ్చిందన్నారు.

ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం

వైఎస్సార్‌సీపీ జిల్లా లీగల్ జనరల్ సెక్రటరీ బైగాని రంగారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ అక్రమ కేసులు, అరెస్టులకు భయపడేది లేదని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై ఇలాంటి అక్రమ కేసులను మోపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ గ్రీవెన్ సెల్ కార్యదర్శి కట్టా ఏసుబాబు మాట్లాడుతూ అణగదొక్కాలని ఎంతగా ప్రయత్నిస్తే అంతగా పోరాటం ఉధృతం చేస్తామని, ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ పెద పాడు మండల అధ్యక్షుడు అప్పన ప్రసాద్ మాట్లాడుతూ న్యాయం ఉందని న్యాయస్థానం నిరూపిం చిందని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర క్రితం జరిగిన ఘటనలను తిరగదోడి దుర్మార్గపు చర్యలకు పాల్పడటం దారుణమన్నారు.

ఆడబిడ్డ నిధికి కూటమి మంగళం

- హామీ అమలుపై టీడీపీ నేతల అడ్డగోలు వాదన
- వైఎస్సార్ సీపీ సమన్వయకర్త జయప్రకాష్



క్యూఆర్ కోడ్ ప్లకార్డులను ప్రదర్శిస్తున్న సమన్వయకర్త జేపీ, నాయకులు

ఏలూరు టౌన్: కూటమి ప్రభుత్వం సూపర్–6 హామీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని, ఎన్నికల ముందు అధికారం కోసమే ప్రజలను నమ్మించి, నేడు నట్టేట ముంచారని వైఎస్సార్ సీపీ ఏలూరు సమన్వయకర్త మామిళ్లపల్లి జయప్రకాష్ అన్నారు. శనివారం రాత్రి ఏలూరు వన్‌టౌన్ 3, 4 డివిజన్ల పరిధిలో కార్పొరేటర్ డింపుల్ జాబ్, రిషి, రెల్ల రామకృష్ణ ఆధ్వర్యంలో, 19వ డివిజన్‌లో బోగాది పార్వతి ఆధ్వర్యంలో, 27వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. రీకాలింగ్ బాబూస్ మేనిఫెస్టో క్యూఆర్ కోడ్ ప్లకార్డులను ప్రదర్శించారు.

వారి చేతకానితనం బయటపడింది

సమన్వయకర్త జేపీ మాట్లాడుతూ 2024 ఎన్నికల ప్రచార సభలో టీడీపీ నేతలు ప్రజలను నమ్మిస్తూ అనేక హామీలు ఇచ్చారని, జనసేన నేతలు వంత పాడుతూ కూటమి అధికారంలోకి వస్తే ప్రజలకు రెండింతలు సంక్షేమ పథకాలు ఇస్తామంటూ చెప్పారని గుర్తు చేశారు. కుటుంబంలో 18 ఏళ్లు నిం డిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తామని, ఆడబిడ్డ నిధిగా దీన్ని అమలు చేస్తామని మహిళలను నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు మంత్రి అచ్చెం నాయుడు నిండు సభలో మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి పథ కాన్ని అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మేయాల్సి వస్తుందని చెప్పటం టీడీపీ చేతకానితనానికి నిదర్శం అని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన హయాంలో ఎన్ని అడ్డం కులు వచ్చినా, కరోనా మహమ్మారి విలయతాం డవం చేస్తూ ఆర్థికంగా నష్టపోయినా సంక్షేమ పథ కాలను ఆపలేదని, ప్రభుత్వం వద్ద డబ్బు లేదనే మాట చెప్పలేదని గుర్తుచేశారు. తల్లికి వందనం డబ్బులు సైతం కొందరికే వేశారని, ఏలూరు నియో జకవర్గంలోనే వేలాదిమంది తల్లులకు నేటికీ సొమ్ములు వేయలేదని తెలిపారు.

సిగ్గుచేటు

ఏలూరు నగర అధ్యక్షులు గుడిదేశి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలను ఎం తోకాలం మోసం చేయలేదని, రాబోయే రోజుల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి గట్టిగా బుద్ధిచె ప్పేందుకు ఇప్పటికే జనం డిసైడ్ అయ్యారని తెలి పారు. మహిళలను మభ్యపెట్టి ఓట్లు వేయిం చుకుని అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిన అనంతరం హామీలు అమలు చేయలేమని చెప్ప టం సిగ్గుచేటన్నారు. కార్యక్రమాల్లో నాయకులు దాలి వెంకటేష్, సీహెచ్ శ్రీరాములు, సీహెచ్ తిమోతి, నవీన్, బెనర్జీ, విజయకుమార్, పట్నాల శ్రీనివాస్, గొర్ల లెనిన్, గొర్ల లక్ష్మీనారాయణ, రెల్ల వరలక్ష్మి, సావిత్రి, అయ్యప్ప, కోటి, శ్రీను, పాము శ్యామ్, శ్రావణ్, రాజు, అన్నపూర్ణ, పానుగంటి అశోక్, కొట్టు నాగభూషణం, అచ్యుత కుమారి, చిట్టిబాబు, వాడపల్లి నాగభూషణం, ప్రభుదాస్, కొట్టు కోటేశ్వరరావు, సీహెచ్ సత్య నారాయణ, వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకపెయ్యి సుధీర్‌బాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నెరుసు చిరంజీవి, జిల్లా అధికార ప్రతినిధి మున్నుల జాన్‌గురునాథ్, నగర మహిళా అధ్యక్షురాలు జిజ్జువరపు విజయని ర్మల, కార్పొరేటర్ తుమరాడ స్రవంతి, బీసీ సెల్ నగర అధ్యక్షుడు కిలాడి దుర్గారావు, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటా మోహన రావు, రాష్ట్ర కార్యదర్శి కిలారపు బుజ్జి, ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు ఇనపనూరి జగదీష్, కొల్లిపాక సురేష్, తులసీ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

పీ4 రిజిస్ట్రేషన్ వేగవంతం చేయండి

కలెక్టర్ వెట్రిసెల్వి

ఏలూరు(మెట్రో): పీ4 పాలసీ కింద బంగారు కుటుంబాల దత్తత మార్గదర్శకులు, ఎంపిక, రిజి స్ట్రేషన్ వేగవంతం చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో శనివారం కలెక్టరేట్ నుంచి ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల అభివృద్ధికి మార్గమైన పీ4 పాలసీ బంగారు కుటుం బాలకు మార్గదర్శకులు వేగంగా గుర్తించి, నమోదు చేయాలన్నారు. సోమవారం నాటికి మంచి పురోగ తి సాధించాలని ఆదేశించారు. డేటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, పరిశ్రమలు, ప్రైవేట్ విద్యా సంస్థలు, తదితర రంగాల్లోని వారిని మార్గదర్శకులుగా రిజిస్ట్రేషన్ చేయించడంలో సం బంధించిన శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, డీఎంహెచ్ఓ పీజే అమృతం, జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి పాల్ సతీష్, సీపీఓ వాసుదేవరావు, పర్యావరణ శాఖ ఈఈ వెం కటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలను అధిగమించాలి

ఏలూరు (టూటౌన్): పీ4 అమలులో అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి లక్ష్యాలను అధిగ మించాలని కలెక్టర్ వెట్రి సెల్వి సూచించారు. స్థానిక పవర్‌పేట వినాయక గుడివద్ద శనివారం 23, 24వ వార్డు సచివాలయాలకు సంబంధించి వార్డు సచివాలయం ప్రాంగణంలో పీ4 బంగారు కుటుంబాలు మార్గదర్శకులు సదస్సులో కలెక్టరు వెట్రిసెల్వి, మేయర్ షేక్ నూర్జహాన్ పాల్గొన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా ఏలూరు జిల్లాలో 75 వేల కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమం వేగ వంతంగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. 23, 24వ వార్డుల్లో 194 మందిని సర్వేచేసి బంగారు కుటుం బాలుగా గుర్తించామని తెలిపారు.

సున్ని జమాత్ అభివృద్ధికి కృషి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ముస్లిం సమాజంలో మరుగున పడుతున్న సున్ని జమాత్‌ను అభివృ ద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అహలే సున్నతు వల్ జమాత్ ప్రతినిధులు పిలుపుని చ్చారు. ఏలూరు అహలె సున్నత్‌వల్ జమాత్ ఆధ్వర్యంలో ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ సున్ని జమాత్ పెద్దల సమక్షంలో శని వారం స్థానిక అంజుమన్ ఫంక్షన్ హాల్‌లో సున్ని జమాత్ ఐక్యత, అభివృద్ధి కోసం చర్చించారు. సున్ని జమాత్‌ను కాపాడుకుని భవిష్యత్ తరా లకు అందించడానికి అందరూ ఐకమత్యంతో పని చేయాల్సిన అవసరం ఉందని సభ్యులు తీర్మానించారు. కార్యక్రమంలో ఏలూరు ప్రభుత్వ ఖాజీ షేక్ హుస్సేన్, రాజా అహమ్మద్, ఎస్ఎం అక్బర్, ఎండీ సులేమాన్, ఎస్‌కే సాబీర్, ఎండీ గాలబ్ అలీ, నసీర్, ఎస్కే మస్తాన్, జబి యుల్ల, గాజుల బాజీ, ఎండీ ఎగ్బాల్ పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.